

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 25 ఫిబ్రవరి 2024

# బదిలీపై వెళ్తున్న కలెక్టర్...
# వెల్లువెత్తిన అభినందనలు




## ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నీటిపారుదల అండ్ కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకి బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కు అభినందన సభ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నీటిపారుదల అండ్ కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకి బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కు అభినందన సభ మరియు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరికి స్వాగతం సభ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించింది. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ప్రశాంత్ పాటిల్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో జిల్లా కలెక్టర్ పనిచేయడం ఒక ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. కలెక్టర్ అంటే దేవుడు కాదని, అనుభవం గల అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో నా విధులను సక్రమంగా నిర్వహించానని చెప్పారు. ఇతరులు చెప్పేది పూర్తిగా వింటే ఏ పని అయినా సులభంగా చేయవచ్చునని అన్నారు.

వివరాలు 2లో

శిశు మరణాల నియంత్రణపై...

## సమీక్షా సమావేశం

: అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్ర వాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని గర్భిణీ సమయంలోనే పోషకాహారం పైన అవగాహన కలిగించాలని, తల్లిపాల ఆవశ్యకత పైన గర్భిణీలకు ముందే అవగాహన కలిగించాలని ఏమైనా సమస్యలు కనబడిన వెంటనే అశ్రద్ధ చేయకుండా ఆసుపత్రికి వెళ్లాలని, ఆస్పత్రిలో కూడా సరైన సమయంలో సరియైన చికిత్స అందించడం ద్వారా శిశు మరణాలను నియంత్రించాలని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్ర వాల్ అన్నారు.శనివారం రోజున జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శిశు మరణాల నియంత్రణపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పిహెచ్సి పరిధిలో ఆరోగ్యశాఖ ,మహిళా శిశు సంక్షేమ శాఖ కన్వర్జేన్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని ,చర్చించి శిశు మరణాల నివారణకు చర్యలు గైకొనాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డిఐఓ డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ ప్రభాకర్, బి డబ్ల్యు ఓ శ్రీమతి సవిత్రి , సిద్దిపేట హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వేణు, దుబ్బాక పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం, గజ్వేల్ హాస్పిటల్స్ సూపరెండెంట్ సాయి కిరణ్ ,అంగన్వాడి సిడిపివోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి...
## సమస్యలు రాకుండా చర్యలు



- వేసవిలో త్రాగు నీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయండి
- త్రాగు నీటి సరఫరాలో మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వివరాలు 2లో

## ఎల్లలు దాటేలా..
## ఏడుపాయల జాతర

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అధికారులకు 3 షిఫ్ట్ లా వారీగా విధుల నిర్వహణ
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వివరాలు 8లో

## తాళాలు తీస్తారా..
## ఇంటికి పోతారా

- నాకు చెప్పందే ఎలా సీజ్ చేస్తారు.
- సీజ్ దుకాణాలు తెరవాలంటూ మున్సిపల్ చైర్మన్ దబాయింపు



వివరాలు 5లో

# బదిలీపై వెళ్తున్న కలెక్టర్...
# వెల్లువెత్తిన అభినందనలు

## ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నీటిపారుదల అండ్ కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకి బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కు అభినందన సభ

మొదటిపేజీ తరువాయి...
పనుల పైన అవగాహన, ముందస్తు ప్రణాలిక ఉంటే ఎస్ఎంఎస్ ల ద్వారా కూడా పనులను నిర్వహించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు నేను ఐదు జిల్లాల్లో పని చేశానని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో పని చాలా వేగంగా జరుగుతుందని అన్నారు. మల్లన్న సాగర్, గౌరవెల్లి కొండపోచమ్మ సంబంధం పనులు చాలా సున్నితమైనవని పేర్కొన్నారు. పరిపాలల్లో అదనపు కలెక్టర్లు





మాట్లాడుతూ పెరుగుతగ్గట్టు ప్రశాంత్ జె పాటిల్ జిల్లాలో పరిపాలన ప్రశాంతంగా నిర్వహించి జిల్లాలో ప్రభుత్వ పాలన సాఫ్ గా నిర్వహించారని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సంయమను కోల్పోకుండా ముందస్తు ప్రణాళికతో ఎంతటి సమస్యనైనా సరి చేశారని, శాసనసభ ఎన్నికల సమయంలో కూడా అధికారులపై ఎలాంటి భారం పడకుండా అన్ని ముందస్తు ప్రణాళికతో అప్రమత్తత చేస్తూ

గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతా లు అన్ని విధాలుగా నాకు సహాయ సహకారాలు అందించి నా పనులను సులభతరం చేశారని అన్నారు. నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ ప్రశాంతమైన పరిపాలనకు మారుపేరు ప్రశాంత్ పాటిల్ సార్ అని అన్నారు. నేను తెలంగాణ కేడర్కు కేటాయించిన తర్వాత పోస్టింగ్ వరంగల్ స్పెషల్ ఆఫీసర్ గా, ఆ సమయంలో ప్రశాంత్ సార్ వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ గా ఉన్నారని చెప్పారు. ఎంతటి ప్రెజర్ లో నైనా ప్రశాంతంగా పనిచేయడం చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. స్థాయితో సంబంధం లేకుండా అన్ని స్థాయిల అధికారులు ప్రజలతో కూడా ఒకే విధంగా గౌరవిస్తూ మాట్లాడేవారని కొనియాడారు. జిల్లా నుండి స్పెషల్ కమిషనర్ గా నీటిపారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్మెంట్ వెళ్తున్నందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అందరి జిల్లా అధికారుల సమన్వయంతో సిద్దిపేట జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్దామని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ మరియు జిల్లా అధికారులు



ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని, ధరణి పథకం పై నియమించిన కలెక్టర్ల బృందంలో ప్రశాంత్ జే పాటిల్ ఉండడం ఆయన పనితనానికి నిదర్శనం అని కొనియాడుతూ ఆయన వద్ద పనిచేయడం మా అదృష్టం అని తెలిపారు. అనంతరం అధికారులు బదిలీపై వెళ్తున్న ప్రశాంత్ జే పాటిల్ ను, నూతన కలెక్టర్ మను చౌదరి దంపతులను సన్మానించారు. ప్రశాంత్ జె పాటిల్ ను అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు.

# నూతన తాశిల్దార్‌ను సన్మానించిన మాదారం నాయకులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల నూతన తాశిల్దార్ బిక్షపతిని రెవెన్యూ కార్యాలయంలో శనివారం మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలానికి రావడంపై సంతోషం వ్యక్తం ఘనంగా సన్మానించారు. మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మన బడి పాఠశాలలకు
# మెరుగైన సౌకర్యాలు

–డి అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలోని కోహీర్ బెస్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి డి.అంజయ్య ఆకస్మికంగా సందర్శించారు. సదాశివపేట మండలంలో 70 ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం 24 పాఠశాలలను మన ఊరు–మన బడి, మన బస్తి–మన బడి, కార్యక్రమంలో భాగంగా మెరుగైన ఫర్నిచర్, డిజిటల్ తరగతులు, గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. నీటి వసతి, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేశారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళిక, ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం పరిశీలించడం జరిగింది. కొత్త ఫర్నిచర్ రావడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలు గా కొనసాగుతున్నాయి. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖదీర్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు రాజేశ్వర్, వీరమణి పాల్గొన్నారు.

# వేసవిలో గ్రాగునీటి...
# సమస్యలు రాకుండా చర్యలు

- వేసవిలో త్రాగు నీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయండి
- త్రాగు నీటి సరఫరాలో మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మొదటిపేజీ తరువాయి...
మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ , గ్రామాలలో వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ వేసవి కాలానికి త్రాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని,గ్రామ ,మున్సిపల్ ,జిల్లా వ్యాప్తంగా బోర్ వేల్స్,పైప్ లైన్ కుళాయి ల మరమ్మతుల ను తక్షణమే పూర్తి చేయాలన్నారు. త్రాగు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. జిల్లా లో త్రాగు నీటి సరఫరా గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, జడ్పీ సీఈఓ డి ఆర్ డి ఏ శ్రీనివాస్ రావు, ఈ ఈ అర్ డ్బ్లూ ఎస్ కమలాకర్,ఎంపిడిఓ లు, తహశీల్దార్లు,ఎం పీ ఓ లు ,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పాత ఫిషరీస్ కార్యాలయ స్థలం విషయంలో తమపై వచ్చిన ఆరోపణలలో ఏ మాత్రం నిజం లేదని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ లక్ష్మణ్ అన్నారు.శనివారం రోజున మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిల్ సభ్యులతో కలిసి వారు మాట్లాడారు. 2022 సంవత్సరం లో పాత ఫిషరీస్ కార్యాలయం మార్చిన తర్వాత కార్యాలయ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తూ అప్పటి అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ తమకు లీగల్ గా లెటర్ ఇచ్చారని తెలిపారు. పాత ఫిషరీస్ కార్యాలయం అనుకొని వెనకాల ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఉందన్నారు.సిద్దిపేట మున్సిపాలిటీకి కలెక్టర్ కార్యాలయం ద్వారా ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు అప్పగించిన స్థలానికి ఫెన్సింగ్ కూడా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేయించామని తెలిపారు. ఈ స్థలం వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కుల సంఘాల పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాలలో ఫిర్యాదు చేశామని..... స్థలంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.తనతో పాటు ఓ కౌన్సిలర్ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్టుగా కొన్ని వార్తాపత్రికలు వార్త ప్రచురించాయని..... అవి పూర్తిగా అవాస్తవాలని తెలిపారు.తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.గత 20 సంవత్సరాలు సిద్దిపేట మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా చైర్మన్ గా పని చేశానని...... ఇప్పటివరకు అలాంటి ఆరోపణలు తనపై లేవని గుర్తు చేశారు.ఇప్పటికైనా తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారు మానుకోవాలని లేకపోతే చట్ట ప్రకారం వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఏడవ అంగన్వాడి కేంద్రంలో ఈసిసిడి పై అవగాహన



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ అంగన్వాడి కేంద్రం లో నెలలో నాలుగవ శనివారం చిన్నారులకు కార్యక్రమం బరువు చదువుపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు, అలాగే కొలతలు ,పోషకాహారం గురించి పిల్లల తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యవంతమైనయని తల్లిదండ్రులను పోషకాహారం గురించి అవగాహన, ఏడవ అంగన్వాడి ఇందిర తెలిపారు.

# అల్లా దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు షబ్బే – బరాత్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణిలకు శనివారం రోజున శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరి సోదరులంతా రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతోపాటు రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని అల్లా తో ప్రార్థిస్తున్ననని అన్నారు.



# నకిలీ విత్తనాలను పట్టుకున్న పోలీసులు



హుస్నాబాద్ / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలో ముక్కెర మల్లయ్య ఇంటిలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయని నమ్మదగిన సమాచారంపై శనివారం రోజున సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ తో కలిసి వెళ్లి ఇంటిపై రైడ్ చేసి 50 కేజీలు ఉన్న 29 బ్యాగులను పట్టుకొని పరిశీలించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి కంపెనీ ప్యాకింగ్ లేకుండా 50 కేజీల బ్యాగులల్లో 1450 కేజీ ల నకిలీ పత్తి విత్తనాలు పిండి సురేష్ తండ్రి ఐలయ్య గ్రామం, మండలం వెలేరు,జిల్లా హన్మకొండ, సతీష్ గ్రామం గాగిరెడ్డి పల్లి, నిందితులిద్దరూ కలసి నిలువ చేసి ఉంచినారని పోలీసులు అన్నారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, మండలాలలోని గ్రామాల రైతులకు మరి ఇతర జిల్లాలలోరైతులకు అమ్మడానికి నిలువ చేసి ఉంచిన వాటిని స్వాధీనం చేసుకొని హుస్నాబాద్ అగ్రికల్చర్ అధికారి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు , ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నకిలీ విత్తనాలపై పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు ప్రతి ఒక్కరిపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అక్బర్ పేట , భూంపల్లి / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోతె గ్రామంలో పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ,శ్రీ అభయాంజనేయస్వామి,జ్ఞాన సరస్వతిదేవి,సంతాన నాగ దేవత ఆలయాల్లో శనివారం రోజున పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆలయ ధర్మ కర్త భాస్కర్ పంతులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,నర్సింహారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, లు మాట్లాడుతూ శనివారం రోజున పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించామని గ్రామంలోని అడపడుచులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి మంగళహారతులతో తరలిరావడం జరిగిందని అన్నారు . ఆంజనేయస్వామికి మహాభిషేకం,తరువాత మహారుద్రాభిషేకం,జ్ఞాన సరస్వతి దేవికి కుంకుమార్చన,శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగిందని చెప్పారు .అధికసంఖ్యలో దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి,జిల్లాల నుండి గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చిమొక్కులు తీర్చుకున్నారని అన్నారు.భక్తులందరికీ ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను వారికి వారి కుటుంబానికి భగవంతుడు అన్ని విధాల ప్రసాదించాలని కోరారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించగా అలయకమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ పంతులు, మహాదేవ్,గ్రామ,అలయ కమిటీసభ్యులు నాగభూషణం, కృష్ణమూర్తి,గడ్డం స్వామి, లిఖిత్, భిక్షపతి, అంజయ్య, నర్సింహారెడ్డి, బాలకిషన్, ఎల్లారెడ్డి,ముత్తయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాకు నూతనంగా జిల్లా కలెక్టర్ గా నియమించబడిన 2017 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన మిక్కిలినేని మను చౌదరి శనివారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ లు స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ నుండి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బంది. కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ముఖ్య పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే జిల్లా కలెక్టర్ గా తన ప్రధానమైన లక్ష్యమని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటి త్వరగా పరిష్కరించుటకు సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, అన్ని మౌలిక వసతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన



మోటివేషన్ ఇప్పించి కార్పొరేట్ స్థాయికి మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటుకు చేసి భూకబ్జాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి కృషి చేస్తే యువత విజయాలను సాధిస్తారని సూచించారు.

# పరిశుభ్రతపై అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించాలి

– సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



కోహెడ సూర్య మేజర్ న్యూస్ :పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని వాటి నివారణకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేసవికాలంలో నీటి కొరత రాకుండా ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మార్చి 3,4 తేదిలలో పోలియో చుక్కలపై చిన్నారుల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అలాగే 24 గంటల విద్యుత్ అందేలా అధికారులు తగిన ఏర్పాట్లు చూడాలన్నారు. అలాగే కోళ్లకు, మేకలకు, గొర్రెలకు బర్డ్‌ఫ్లూ వస్తున్నందున మందులను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్పందించి ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిష్టయ్య, తహాశీల్దార్ కె.సురేఖ, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ పరుషరాములు



మిరుదొడ్డి/ సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అపరిచితులతో బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ పరుషరాములు అన్నారు.శనివారం రోజున మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి మోసం చేసేవారిని నమ్మరాదని చెప్పారు.ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.ప్రేమ పూరిత మాటలతో నమ్మ బలికే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.తల్లి దండ్రుల ఆశయాలు పలించే విధంగా కష్టపడి చదివి మంచి భావి భారత పౌరులుగా రాణించాలని కోరారు.సమాజంలో మంచి చెడూ రెండూ ఉంటాయని వాటిలో మంచిని స్వీకరించాలని అన్నారు.

## మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై సైబర్ నేరాల గురించి..

# గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల పట్ల అవగాహన

- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి..
- అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి..
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు...
- తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి..
- చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు..
- ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారే..



భూంపల్లి ఎస్ ఐ భువనేశ్వర్



అక్బర్ పేట భూంపల్లి/దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై సైబర్ నేరాల పై గుడ్ టచ్ బాడ్ టచ్ చట్టాలపై అంశాల పై శనివారం అవగాహన కల్పించిన ఎస్ ఐ భువనేశ్వర్. ఈ సందర్భంగా భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులపై సైబర్ నేరాల పట్ల ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల మీద సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల మీద సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల పై, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల పరినమాలు గతంలో జరిగిన నేరాల పట్ల నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాలు స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ వాటి దానిపై వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర చట్టాల అంశాలపై విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు కూడా ఓపెన్ చేయొద్దని. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ జగన్మోహన్, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం గురుకులాలకు అవసరం

## : రీజనల్ కోఆర్డినేటర్ నిర్మల



కొండపాక మేజర్ న్యూస్ : గురుకుల పాఠశాలలకు దాత ల సహకారము ఎంతైనా అవసరం ఉందని గురుకుల సిద్దిపేట జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ నిర్మల అన్నారు శనివారం కొండపాక గురుకుల పాఠశాల కి కరీంనగర్ జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే డొనేటర్ లక్ష 50వేల విలువగల వాటర్ ఫిల్టర్ ని అందజేశారు రీజినల్ కోఆర్డినేటర్ నిర్మల వాటర్ ఫిల్టర్లు పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహ చారి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల అభివృద్ధికి దాతలు ఎంతో అవసరమని పిల్లల తల్లిదండ్రులు కూడా సహకారం చేసుకోవచ్చని వారన్నారు మంచి నీళ్ల కొరకు పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి వాటర్ ఫిల్టర్ గురుకుల పాఠశాలకు ఇవ్వడం చాలా సంతోషమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫిల్టర్ టెక్నీషియన్ ప్రభాకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మాసన్ పల్లి మరియు దేవునిపల్లి గ్రామంలో సిసి రోడ్డు మరియు అంగన్వాడి భవన ప్రారంభ పనులను శనివారం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది సీఎం రేవంత్ రెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి చొరవతో మాసంపల్లి దేవునిపల్లి అభివృద్ధి దిశగా పయనిస్తోంది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ మల్లేశం సంగేపు దుర్గారెడ్డి మల్లొడ్డి తుకారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ గ్రామ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రఘోతంపల్లి గ్రామంలో జరుగుతున్న మహంకాళి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవ భక్తి ఉంటేనే భవిష్యత్తులో ముక్తి మార్గం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో సర్పంచులు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు అలయ కమిటి అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాళాలు తీస్తారా ఇంటికి పోతారా

- నాకు చెప్పందే ఎలా సీజ్ చేస్తారు.
- సీజ్ దుకాణాలు తెరవాలంటూ మున్సిపల్ చైర్మన్ దబాయింపు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తాళాలు తీస్తారా ఉద్యోగంలో నుండి పీకి ఇంటికి పంపమంటారా.... నాకే తెలియకుండా సీజ్ చేస్తారా ఏమనుకుంటున్నారు మీరు తాళాలు తీయకపోతే ఇంటికి పంపుతా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మున్సిపల్ అధికారులను దబాయించారు చైర్మన్ దుబాయించడంతో అయోమయంలో పడ్డ మున్సిపల్ సిబ్బంది సీజ్ చేసిన దుకాణాలను మళ్లీ తెరిచారు మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటీకి ఆదాయం రప్పిస్తున్నారా.? వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారా అంటూ అక్కడున్న ప్రజలు





విస్మయానికి గురయ్యారు వివరాల్లోకి వెళితే మెదక్ పట్టణంలో కోదండ రామాలయం ఉంది కోదండ రామాలయం పరిసరాల్లో దుకాణ సముదాయాలు ఆలయం పరిధిలో ఆలయం పేరుతో ఉన్నాయి ఆ సముదాయాలలో ఓ ప్రభుత్వ రంగ బ్యాంకు వివిధ వ్యాపార దుకాణాలు కొనసాగుతున్నాయి ఇదే కాకుండా అలయ పరిసరంలో కళ్యాణ మండపాన్ని దాతల సహకారంతో నిర్మించారు వీటన్నింటికి కలిపి 2004 నుండి 2024 వరకు దుకాణాల సముదాయాలకు సంబంధించి అలయ కమిటీ మున్సిపాలిటీకి 14, 86 లక్షలు బకాయి ఉంది ఈ బకాయి కి సంబంధించి మున్సిపల్ అధికారులు ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ కు మూడుసార్లు నోటీసులు జారీ చేశారు నోటీసులు జారీ చేసినప్పటికీ కమిటీ చైర్మన్ సభ్యులు ఎవరు స్పందించకుండా ఉండిపోయారు బకాయి పెరిగిపోవడంతో మున్సిపల్ అధికారులు శనివారం రామాలయ దుకాణ సముదాయాలకు తాళాలు వేసి సీజ్ చేశారు దాంతో ఆయా దుకాణాలలో వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులు గొడవకు దిగారు తాము ప్రతినెల తప్పనిసరిగా ఆలయ కమిటీకి కిరాయిలు చెల్లిస్తున్నామని పన్నుబకాయికి తమ వ్యాపారాలకు ఏమిటి సంబంధం అని అధికారులతో వాగ్వాదానికి దిగారు మేము బాకీ ఉంటే సీజ్ చేయాలి కమిటీ బాకీఉంటే మా వ్యాపారాలు సీజ్ చేస్తే ఎలా అని గొడవకు దిగారు దుకాణదారుల సమాచారంతో అక్కడికి వచ్చిన కమిటీ చైర్మన్ నరేందర్ ఇతర సభ్యులతో కలిసి వచ్చి పన్ను బాకీ విషయం చర్చించారు తర్వాత చెల్లిస్తాం తాలాలు తీయండి అని అడిగారు పన్ను చెల్లించే వరకు తాళాలు తీయమని మున్సిపల్ అధికారులు చెప్పడంతో కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్ ను అక్కడికి రప్పించారు

మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అక్కడికి వచ్చి రాగానే మున్సిపల్ సిబ్బందిపై చిందులేశారు నాకు తెలియకుండా ఎలా సీజ్ చేస్తారు తాళాలు తీస్తారా ఉద్యోగాలలో నుంచి పీకేయమంటారా దబాయించారు చట్టపరంగా మున్సిపాలిటీకి రావాల్సిన పనుకోసమే దుకాణాలు సీజ్ చేశామని మున్సిపల్ అధికారులు చెప్పినప్పటికీ వినకుండా తాళాలు తీసేంతవరకు తాను ఇక్కడ నుండి వెళ్ళనని దబాయించడంతో చైర్మన్ ఆదాయానికి గండి కొడితే మేమేం చేస్తామంటూ వారు తాళాలు తొలగించారు ఈ విషయం తెలిసిన మీడియా అక్కడికి వెళ్ళగానే మున్సిపల్ చైర్మన్ మాట మార్చారు తాను ఎవరిని దబాయించ లేదని కమిటీ వారు సమయం కావాలని రిక్వెస్ట్ చేశారని అందుకోసమే తాళాలు తీయించానని మీడియాతో తెలిపారు రెండు సంవత్సరాలుగా పన్ను బాకీ ఉందని ముందుగా చెప్పుకొచ్చిన మున్సిపల్ చైర్మన్ కు పదేళ్లుగా బాకీ ఉన్నట్టుగా మీడియా అతనికి నోటీసులు చూపించగా అయ్యుండొచ్చు నాకా విషయం తెలియదు అంటూ దాటవేశారు వారం రోజుల్లోగా పన్ను చెల్లిస్తారని కమిటీ తరపున మున్సిపల్ చైర్మన్ చెప్పడం అక్కడున్న వారందరినీ ఇస్మాయానికి గురిచేసింది ప్రతి సంవత్సరం దుకాణ సముదాయాలను కిరాయి సుమారు 16 లక్షల పైగా వస్తున్నప్పటికీ కమిటీ ఎందుకు మున్సిపాలిటీ పను చెల్లించడం లేదని ప్రశ్నిస్తే ఆ లెక్కలు నాకు తెలియవంటూ దాటవేశారు. ఆదాయం ఏమవుతుంది కోదండ రామాలయం దుకాణ సముదాయాలలో ప్రతినెల సుమారుగా 16 నుండి 17 లక్షల వరకు కిరాయిలు వసూళ్లు అవుతున్నాయి వాటిని దేనికి వాడుతున్నారు ప్రభుత్వానికి పన్ను ఎందుకు బకాయి ఉన్నారు అనే విషయంలో పట్టణ ప్రజలు భక్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు కమిటీలో ఏం జరుగుతుంది డబ్బులు అన్ని ఏమవుతున్నాయి అని గుసగుసలాడుతున్నారు ఆలయంలో జరిగే ఉత్సవాల అన్నింటికీ దాతలు నేరుగా చెందాలు ఇస్తున్నప్పటికీ ఈ డబ్బంతా ఏం జరుగుతుంది అనే సందేహాలు ఉన్నాయి లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ వారి ఆధీనంలోకి లెక్కలన్నీ ఎందుకు తీసుకోలేదని సందేహాలు ఒప్పందం అవుతున్నాయి నాకు ఎలాంటి అశ లేదు కమిటీ చైర్మన్ బండ నరేందర్. కోదండ రామాలయం దుకాణ సముదాయాలు మున్సిపల్ అధికారులు సీజ్ చేయడం విషయమై ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ ను వివరణ కోరగా తనకు పదవిపై డబ్బుపై ఎలాంటి ఆశ లేదు ఎవరైనా నిర్వహించుకుంటామంటే బాధ్యతలు అప్పగించేందుకు తాను సిద్ధమే అంటూ తెలిపారు కమిటీలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని అన్నారు రాజకీయ దురుద్దేశంతో జరుగుతున్న సంఘటనలు ఇవని ఆయన పేర్కొన్నారు.

# చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

**ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలి**

**రాజీ మార్గమే రాజ మార్గం : డా..బాలస్వామి ఐ.పి.ఎస్.**



వచ్చే నెల 09-03-2024 నాడు జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్. శనివారం జిల్లా డి.ఎస్.పి లు,సి.ఐ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రాజీ పడే కేసులలో తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ పడేలా సిబ్బంది కృషి చేయాలని అదేశించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్.పి ఎస్.పి డా..బి.బాలస్వామి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే అవాకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని జిల్లా సిబ్బందిని మరియు కోర్ట్ కానిస్టేబుళ్లను ఎస్.పి గారు ఆదేశించినారు, అలాగే నేషనల్ లోక్ అదాలత్ కేసులో రాజీ అయ్యేటట్లు ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో లు ఛాలెంజ్ గా తీసుకొని కేసుల్లో ఉన్న ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకూ ఎక్కువ కేసులు రాజీ చేయించాలన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. న్యాయస్థాన అధికారులతో లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజల్ అయ్యేటట్లు చూడాలని తెలిపారు. నేరస్తులకు పోక్సో, మర్డర్, రేప్, మరియు ఇతర గ్రేవ్ కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా సాక్షులకు బ్రీఫింగ్ ఇవ్వాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

# 3, 4, 15 వార్డుల్లో ఫాగింగ్ చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి 3, 4, 15 వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఇంటి ముందు చుట్టుపక్కల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు శానిటరీ ఇన్స్పెక్టర్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే నే దోమలు వృద్ధి చెందవనీ స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజలు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# చిన్నారిని బురద నీటిలో ముంచి చంపిన మతిస్థిమితం లేని మేనమామ

## వ్యక్తిని చితకబాదిన గ్రామస్తులు

మేజర్ న్యూస్,నంగునూర్:- మతిస్థిమితం లేని వ్యక్తి తన మేనకోడల్ని బురద నీళ్లలో ముంచి చంపిన సంఘటన నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మందపల్లి గ్రామానికి చెందిన పిట్టలు పట్టే కులస్తులు మామిడి తోటలు పట్టుకునేందుకు గత కొన్ని రోజుల క్రితం బద్దిపడగ గ్రామానికి వచ్చి వేముల శ్రీధర్ రెడ్డికి చెందిన మామిడి తోటలో నివాసం ఉంటున్నారు. అదే మామిడి తోటను మామిడి పండ్ల కోసం లీజుకు తీసుకున్నారు. బాలిక ఆడుకుంటుండగా మేనమామ శ్రీను నాటు వేసిన మడిలోని బురద నీటిలో ముంచడంతో ఊపిరాడక గుజరాతి రాజు- సంతోష కూతురైన శిరీష 4 మృతి చెందింది. దీంతో గ్రామస్తులు అతనిని చితకబాది చేతులు కట్టేసి



పోలీసులకు సమాచారం అందించారు. కాలయ శ్రీనుకు సరిగా మతిస్థిమితం లేదని గ్రామస్తులు తెలిపారు. అక్కడికి చేరుకున్న రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఎస్సై భాస్కర్ రెడ్డి అతని అదుపులోకి తీసుకున్నారు.

# పదవతరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ , మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు.

మార్చి 18 నుండి ఎప్రిల్ 02 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుందని అన్నారు.

పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ 13897, ప్రైవేట్ 6 , వొకేషనల్ చెందిన 1661 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. పరీక్షలకు సంబంధించి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పరిధిలోని 80 పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామన్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేర్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం, జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాల తరలించే విషయంలో పోస్టల్ శాఖ, పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచే విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసే విషయంలో పోలీస్ శాఖ సహకరించాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు చూసుకోవాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు తగిన సూచనలు సలహాల కోసం సమన్వయ కమిటీ సంప్రదింపులు కొనసాగాలని, సమస్య తీవ్రత విషయంలో ప్రతి సందర్భాన్ని జిల్లా కలెక్టర్కు నివేదించాలని ఆదేశించారు.

సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# లారీ ఢీకొని బాలుడు మృతి



కొండపాక మేజర్ న్యూస్ : లారీ ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన కుకునూరుపల్లి మండల పరిధిలో కొనకండ్ల వద్ద రాజీవ్ రహదారిపై శనివారం ఉదయం చోటుచేసుకుంది కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవ్పూర్ మండల్ గొల్లపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాములు భార్య లక్ష్మి మనవడు సాత్విక్ తమ టీవీఎస్ ఎక్సెల్ టీఎస్ 36 హెచ్780 9 పై గొల్లపల్లి నుండి నాయుడు పెల్లి వెళుతున్న క్రమంలో కొడకండ్ల వద్ద సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళుతున్న టీఎస్ 13 యుబి 70 83 గల లారీ అతివేగం గా వచ్చి టీవీఎస్ ను ఢీ కొట్టడంతో వారి ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సాత్విక్ 15 సంవత్సరాలు అనే బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో బాలుడు మృతి చెందినట్లు రైతులు తెలిపారు రాములు కు మెరుగైన చికిత్స కోసం ఆర్విఎం హాస్పిటల్ కి తరలించారు లారీ డ్రైవర్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన జహోర్ హక్ గా గుర్తించారు రాములు కొడుకు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# రోగం వోస్తే ఎటుపోవాలి..?

## సర్కార్ దవఖానలో డాక్టర్ ఉండరు..?
## కంగ్టి మండల ప్రజల ఆవేదన




కంగ్టి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కంగ్టి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఎప్పుడు సమయానికి రారు. ప్రజలకు వైద్యం కోసం వైద్యశాలకు పోతే... వైద్యం ఉండదు.. వైద్యులు ఉండరు.. రోగం వచ్చిన, భాద వచ్చిన చేప్పుకునేది డాక్టర్లకు మాత్రమే... దవఖానాలో డాక్టర్లు ఉండ నప్పుడు ప్రజలు ఎవరికి చేప్పుకోవాలో... ప్రజాస్వామ్యంలో మానవత్వం ఎటుపోతుందో జిల్లా పై స్థాయి అధికారులు ద్రుష్టి సారించాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సంవత్సర కాలంలో ఎప్పుడు ఆసుపత్రికి ఏ సమయంలో వేళ్లిన ఇద్దరు నర్సులు తప్ప ఆసుపత్రిలో డాక్టర్లు మాత్రం అసలు ఉండరు. రోగం వచ్చిన ప్రజలు దవఖానకు వేళ్లితే రక్త పరీక్ష, బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించకుండా కేవలం ఇద్దరు నర్సులు ఆసుపత్రిని నడిపిస్తున్నారు. రాజుల సోమ్ము రాళ్ల పాళ్ళు అన్నట్లు ఆసుపత్రిలో ప్రజలకు చేపట్టాల్సిన సదుపాయం, వైద్యం అందించడం లేదని పలు మార్లు సర్వ సభ్య సమావేశంలో కోరిన ఫలితం లేకుండా పోయింది.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సమయానికి రారు. కాని వచ్చిన ఒక గంట మాత్రమే ఆసుపత్రిలో ఉండి వేళ్తారు. ఆసుపత్రిలో ఉండే ఇద్దరు నర్సులకు వివరణ కోరగ అసుపత్రిలో ప్రజలకు ఏలా వైద్యం అందజేస్తారని మేజర్ న్యూస్ కోరగా ఆసుపత్రి కి వచ్చిన రోగలకు వైద్యం అందజేస్తామని మాట దాట వేశారు. సమయానికి డాక్టర్లు రారు. రోగం వచ్చిన రోగులకు సరిగ్గా వైద్యం ఉండదు. కంగ్టి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పోవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు.

# జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి ఓ వెంచర్ నిర్వాహకులు సీకే బాబు ఆలయ కమిటీ సభ్యులకు శనివారం ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు విరాళ దాతలు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య ఆనంద్ చారి రాజేందర్ రెడ్డి అశోక్ చారి శ్రీకాంత్ నరేష్ బ్రహ్మేందర్ గౌడ్ పుట్టి భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల చుట్టూ కరెంట్ పెడితే జైలుకే ఎస్సై వెంకట్ రెడ్డి




రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల వ్యవసాయ రైతులకు ప్రజలకు ముఖ్య గమనిక ఎవరైనా జొన్న చేసుకు గానీ, శేనుగా,కుసుమ పంటకు గానీ మరియు ఇతర పంటలకు అడవి పందుల కోరకు మరియు కోతుల ఇతర జంతువులు వచ్చి పంట నష్టం చేస్తున్నాయని చేను చుట్టూ కరెంట్ వైర్ పెట్టి దానికి కరెంట్ కనెక్షన్ ఇస్తున్నారు దీని వల్ల ఎవరైనా తెలియని వ్యక్తి గానీ ,పశువులు గానీ వెళితే చనిపోయే ప్రమాదం ఉన్నది అని తెలిపారు మరియు కరెంట్ కనెక్షన్ కి కూడా అంతరాయం ఏర్పడుతుంది. ఎవరైనా ఇట్లాంటివి పెడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యామ్నాయం చేసుకోవాలి గానీ, కరెంట్ పెడితే కేస్ నమోదు చేసి జైల్ కే పంపించడం జరుగుతుంది అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు

# 13 కోట్ల తెలుగుజాతి ఒక్కటి అవ్వాలి

## - మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం ఉమ్మడిగా నాయకులందరూ పోరాడాలి, ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, అలాగే పెట్రోలియం లో 50% వాటా సింగరేణి గనుల కోసం తెలుగు జాతి అంతా ఒక్కటై పోరాడాలని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో జరిగిన సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరమ్ ఫౌండర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణ గోదావరి బేసిన్లో మొన్ననే ముడిచమురు ఉత్పత్తి మొదలైందని 50% వాటా స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రాలకు రావాలని అదేవిధంగా విశాఖ ఉక్కు కోసం తెలుగు జాతి మొత్తం ఆత్మార్పణం చేసి సాధించుకున్నామని వాటికోసం మరియు సింగరేణి భూగర్భ గనులకు రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారం ఉండాలని విషయంపై ఉమ్మడిగా పోరాడాలని కోరారు. మోడీ గారు తమ గుజరాత్ కి తీసుకెళ్ళి పోతున్న గ్యాస్ తో తెలంగాణలో ఇంటింటికి వంటగా చేస్తామని అన్నారని ఆ ప్రతిపాదన ఏమైంది అని అన్నారు కేజీ బేసిన్లో ఉన్న గ్యాస్ మీద హక్కు ముందు తెలుగుజాతి దేనని అన్నారు. తెలంగాణలో కూడా తాము కోవిడ్ సమయంలో అలాగే ఇతర సమయాలు హెల్త్ క్యాంపులు నిర్వహించామని తెలుగుజాతి మొత్తం ఈ ప్రపంచంలో గొప్పగా ఉండాలని తన ఉద్దేశం అని అన్నారు. రైల్వే బడ్జెట్ లు దగ్గర్నుంచి ప్రతిదానిలో ఆంధ్రప్రదేశ్కి తెలంగాణకి గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో తీరని అన్యాయం జరిగిందని అన్నారు. జై భారత్ పార్టీ నేషనల్ పా ర్టీ అధ్యక్షులు, మాజీ సిబిఐ జెడి వీవీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా తెలంగాణకి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఖమ్మం బయ్యారం ఫ్యాక్టరీ ఇవన్నీ అమలు చేయలేదని రెండు రాష్ట్రాల కోసం తాము పోరాడుతామని అన్నారు.ఓయూ లా కాలేజీ మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని ఇవాళ తెలంగాణ రాష్ట్రం విడిపోయింది దీని కోసమా అన్న ఆవేదన వ్యక్తం చేశారు సమైక్యాంధ్ర పార్టీ అధ్యక్షుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అందరు కలిసి పోరాడిన సమయం ఇదేనని అన్నారు ఆంధ్ర ఇంట్రెక్చుర్స్ ఫారం కు చెందిన అలహరి వెంకటేశ్వరరావు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కాదు మొత్తం తెలుగుజాతి తమ సంస్కృతిని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి ఢిల్లీలో ఉన్న అహంకారులపై పోరాటం చేయాలన్నారు.

# విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో జాతీయ సదస్సు






నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో సాంకేతిక యుగంలో మహిళా పారిశ్రామి కవేత్తల సాధికారితపై శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ విచ్చేసారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడు తూ మహిళ పారిశ్రామికవేత్తల బహుళ అవకా శాలను పొందుతూ, సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనికి పరిష్కారంగా వారిని సాంకేతికంగా నిపుణులుగా తీరుస్తూ చట్టాల లో మార్పులు జరగాలని వివరించారు. విజ్ఞాన జ్యోతి కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడు తూ రాబోవు అంతర్జాతీయ మహిళా దినోత్స వానికి ముందుగానే పారిశ్రామికవేత్తల సాధికా రిక పై జాతీయ సదస్సు నిర్వహించడం ఆనందకరమైన విషయం అన్నారు. కళాశాల ప్రధానోపాధ్యా యురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ మహిళలు చాలా శక్తివంతులని వారి నిరంతర కృషి సామాజిక ఉన్నతికి మూలం అని తెలిపారు. కళాశాల చైర్మన్ వి రాజశేఖర్ మాట్లాడుతూ విజ్ఞాన జ్యోతి సంస్థ లాభాపేక్ష లేకుండా వివిధ స్థాయిలో విద్యాబోధన చేస్తూ విద్యారంగ అభివృద్ధికి తోడ్పడుతుందని కొనియాడారు. విజ్ఞాన జ్యోతి మాజీ ముఖ్య కార్యదర్శి డాక్టర్ డి ఎన్ రావు మాట్లాడుతూ పారిశ్రామిక క్షేత్రములో మహిళలు అవకాశాలను అందుకొని వినూత్న ప్రయోగాల ద్వారా అద్భుతాలను సాధించాలని సూచించారు. విజ్ఞాన జ్యోతి సంస్థల అధ్యక్షులు డి సురేష్ బాబు మాట్లాడుతూ ఒకప్పుడు పురుషులకు మాత్రమే అనుకూలమైన పరిస్థితులు ఉండేవని, కానీ ప్రస్తుతం అది మారి అన్ని వ్యవస్థలలో మహిళలే రాణిస్తున్నారని వివరించారు. అనంతరం కళాశాల అధ్యక్షులు డాక్టర్ విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ఎంతో అభివృద్ధి సాధించిన ప్పటికీ ఇంకా మనం మహిళా సాధికారితపై సాధించాల్సినది ఎంతో ఉందని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శ్రీరాములు తన ప్రసంగంలో మహిళలు ఎదుర్కొం టున్న వివక్షతపై తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలకు పారిశ్రామిక సంస్థలకు చెందిన పలువురు విద్యావేత్తలు నిపుణులు మహిళా పారిశ్రామికవేత్తల సాధికారిత అని అంశముపై తమ తమ అభిప్రాయా లను ఆలోచనలను విద్యార్థులతో పంచుకున్నారు.

# సత్వరమే ఇంటర్ హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలి

## ఇంటర్ బోర్డు డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన చెన్నోజు శ్రీనివాసుల



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఇంటర్మీడియట్ హాల్ టికెట్లను ఆన్లైన్లో ఉంచాలని కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జెఏసి ప్రతినిధులతో కలిసి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో డైరెక్టర్ శ్రుతి ఓజాకు వినతి పత్రం అందజేశారు. కళాశాలల యాజమాన్యాల నియంత్రణ లేని ఫీజుల దోపిడి విషయంలో చర్యలు తీసుకోవాలని, యాజమాన్యాల కు 20 రోజుల ముందే హాల్ టికెట్లు అందుబాటులో ఉంచి విద్యార్ధులకు మాత్రం పరీక్ష ముందు రోజు వరకు అందుబాటులో ఉంచకపోవడం వల్ల పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్ధులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. సత్వరమే ఆన్లైన్లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచాలని, ఫీజుల నియంత్రణ చేపట్టాలని కోరారు. బోర్డు ద్వారా వివిధ ప్రసార మాధ్యమాలలో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొని నేరుగా పరీక్షాసెంటర్కు వెళ్లే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకోసం కళాశాల ప్రిన్సిపాల్ సంతకాలు అవసరం లేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇంటర్ బోర్డుతీసుకోవాలని కోరారు. స్పందించిన డైరెక్టర్ హాల్ టికెట్లు ఆన్ లైన్లో ఉంచే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అనపోసల వెంకటేశం, బచ్చు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : : నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘ మహిళా కార్యవర్గ సమావేశం శనివారం నిజాంపేట రోడ్డులోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ మార్చి 3 వ తేదీన సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు, పెద్ద ఎత్తున మహిళలు హాజరై దిగ్విజయం చేయాలని కోరారు. సామాజిక సేవలను విస్తృతంగా నిర్వహిస్తున్న పీఎస్ఎస్వీ ప్రసాద్ మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీలో ఉంటున్నందున సంఘం తరవున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శంకర్శర్మ, నర్సింహారావు, జ, మహిళా విభాగం కార్యదర్శి భువనేశ్వరి, కల్యాణి, జయశ్రీ, కుమారి తెన్నేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## 'లంబాడీల సమస్యల పరిష్కారానికి కృషి'-ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్,మేజర్న్యూస్ః బాగ్లింగంపల్లి లంబాడి బస్తీలో సేవాలాల్ 285వ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి.ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యవనేత ముఠాజయసింహ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంజయ్నా యక్, భిక్షునాయక్,కళ్యాణ్ ,దేవేందర్నాయక్,బాలాజీనాయక్లు పాల్గొన్నారు. భోజుమ హరాజు బస్తీవాసులుకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కావాలని కోరారు.150మందికి పైగా ఇళ్ళు లేక గుడ సెల్లో ఉన్నామన్నారు.సేవాలాల్ గుడి కావాలని బస్తీవాసులుకోరారు.దీనికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ సానుకూలంగా స్పందించారు.లంబాడీలసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని,పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



కాప్రా..మేజర్ న్యూస్, ఈసీఐఎల్ లోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో శని వారం విజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాని పాఠశాల డైరెక్టర్ పద్మశ్రీ ప్రారంభించారు పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శిం చారు,విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రయోగాలు పలువురిని ఆకర్షిం చాయి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య తో పాటుగా క్రీడలు విజ్ఞా నిక ప్రదర్శనలు విద్యార్థులులో దాగి వున్న ప్రతిభా ప్రదర్శించడం వల్ల తమ అనుకున్న లక్ష్యం గా ప్రయాణించడం జరుగుతుందని ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలు చేరే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తయారు చేస్తారని ఆమె తెలిపారు , ఈ కార్యక్రమంలో టీచర్స్ ,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## 2సంజీవ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి ప్రధమ వార్షి కోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వర రావు ఆంజనేయ స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అర్షనపల్లి దామోదర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చౌదరి వెంకట రావు, నర్సింగ్ రావు, మునగాల ఉదయ్ రావు, దేవేందర్ రావు, భాస్కర్ రెడ్డి, కిరణ్ రావు, అరుణ్, కిషన్ రావు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అధికారులకు 3 షిఫ్ట్ లా వారీగా విధుల నిర్వహణ
- **భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

## : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మార్చ్ 8,9.10 మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహించనున్న ఏడుపాయల జాతర ఏర్పాట్ల ప్రగతి పై శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో , అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, రమేష్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య గతం కంటే ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయని , గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయవలసినదిగా అధికారులకు సూచించారు. భక్తుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఉండడమే జాతర విజయవంతానికి చిహ్నమని, కాబట్టి అధికారులు సమిష్టిగా, సమన్వయంతో ఈ మూడు రోజులు మరింత కష్టపడి పనిచేయాలని, అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు.ఇందుకోసం ప్రతి ఒక్కరు పిన్ పాయింట్ వారీగా రోజు వారి షిఫ్ట్ ప్రకారం సిబ్బందికి విధులు కేటాయించి, పాసులు జారీ చేయాలని తద్వారా సిబ్బంది విధులు సమర్ధవంతగా నిర్వహిస్తారని అన్నారు. ఫోర్ వీలర్, ద్విచక్ర వాహన పాసుల జారీ, పార్కింగ్ ని హేతుబద్దీకరించడం వల్ల జాతరలో చాలా సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. బ్యారీ కేడింగ్ , పూర్తి చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్మికులను నియమించుకోవాలని, షవర్లు, మంచినీటి కుళాయిలు, శౌచాలయాలు అన్ని వినియోగంలో ఉండేలా చూడాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జిల్లా నలుమూలల నుండే గాక ఇతర ప్రాంతాల నుండి బస్సులు నడపాలని, గజ ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో , జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఈ ఈ అర్ డ్బ్ల ఎస్ కమలాకర్ , డి ఆర్.డి.ఎ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ అంబ దాసు రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు ఎంపిడివో లు,స్పెషల్ ఆఫీసర్స్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఝరాసంగం మండలంలోని ఎంపీపీఎస్ ఎల్గోయి పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మల్లన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారీ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు స్వయం పరిపాలనలో చక్కగా ప్రతిభను కనబరచారన్నారు. విద్యార్థులు వారి వారి లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి పట్టుదలతో చదువుకోవాలన్నారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చాలా ఆనందంగా పాల్గొనడం సంతోషంగాసంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, శ్యామ్, తుకారాం. అపర్ణ, రవికుమార్, పాండు, హనుమంతు పాల్గొన్నారు . ఈ స్వయం పరిపాలనలో ఐదవ తరగతి విద్యార్థులు డీఈవోగా అశ్విని ,ఎంఈఓ గా తాప్సిక, ప్రధానోపాధ్యాయులుగా సంగమేశ్వర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్గా డి.శృతి, ఉపాధ్యాయులుగా అశ్విని, స్వప్న, దివ్యశ్రీ, ఐశ్వర్య, వర్ష, శ్రీవల్లి, రెహనా ,శ్రావణి, మధు, సమీరా, వరుణ్ సందేశ్ ,ఐన్నీ, ఆరిఫ్ ,రంజిత్ కుమార్, రాజు, కిరణ్ కుమార్, చక్కని ప్రదర్శన కనబరిచారు. చక్కటి ప్రదర్శన కనబరిచిన అశ్వినికి మొదటి బహుమతి,సంగమేశ్వర్లకు రెండో బహుమతిని మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రధానం చేశారు.

# నేడే బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో మెగా కంటి ఉచిత వైద్య శిబిరాన్ని

## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నేడే బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో మెగా కంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది అని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు నాల్కల్ మండలంలోని రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బేతెస్ద ప్రార్థన మందిరంలో ఈయొక్క శిబిరాన్ని ఏర్పాటు చెయడం జరుగుతుంది ఈయొక్క మెగా ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహిస్తారు అవసరమైన వారికి కంటి అద్దాలు మరియు మందులు అవసరమైతే కంటి ఆపరేషన్ ఉచితంగా చేయబడును అందుకని ప్రతి ఒక్కరూ ఈ యొక్క మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరియు పది పరిక్ష రాసే పదవ తరగతి విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి వారికి పరీక్ష రాసేందుకు ప్యాడ్స్ పెన్నులు రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ యొక్క మెగా కంటి ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ సైబిల్ సలిన్స్ ఎమ్మార్ ఫిలామోన్ రాజ్, మరియు



వైద్య సిబ్బంది తదితరులు పాల్గొనున్నారు

# పోలియో నివారణలో భాగస్వాములు కావాలి

## : అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం పైన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ ను అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్ర వాల్ శనివారం రోజున కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని మార్చి 3 తేదీన బూత్ యాక్టివిటీ, 4, 5 తేదీన హౌస్ టు హౌస్ అక్టివిటీ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలోని 2,96,352 గృహాలను సందర్శించి, 82,075 మంది 0–5 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని ఆదేశించారు. దీనికిగాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, 194 ఉప కేంద్రాల పరిధిలో 717 బూతులను ఏర్పాటు చేయడమైందని అన్నారు. 306 హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించిన వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు . హై రిస్క్ ప్రాంతాలను కవర్ చేయడానికి 37 మొబైల్ టీములను ఏర్పాటు చేయడమైనది తెలిపారు. బస్టాండ్లలో ,మార్కెట్లలో 20 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను ఇమ్యూనైజ్ చేయడానికి చర్యలు గైకొన్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు 122 సూపర్వైజర్లను 2977 వాక్సినేటర్లను నియమించడమైనదని తెలిపారు. విద్యుత్ శాఖ వారు ఈనెల 28వ తేదీ నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పవర్ కటింగ్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ వారు బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమం పైన అనౌన్స్మెంట్ ప్రతి పది నిమిషాలకు ఒకసారి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడైతే పోలియో బూతులు ఉంటాయో ఆదివారం తెరిచే ఉంచి వైద్య ఆరోగ్యశాఖ వారికి సహకరించాలని ఆదేశించారు. స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన వివరించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ మూడో తేదీ ఆదివారం అన్ని అంగన్వాడీలు కేంద్రాలు, పాఠశాలలు తెరిచే ఉంటాయని ప్రజలందరూ ఆదివారం రోజు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేయించి పోలియో నివారణలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ ప్రభాకర్ ,డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , డిడబ్ల్యుఓ సవిత్రి, మున్సిపాలిటీల కమిషనర్లు , విద్యుత్ శాఖ, రవాణా శాఖ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో మార్మ్రోగిన శివనామ స్మరణ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శివ పంచాక్షరి హనుమాన్ మందిరంలో శివనామా స్మరణతో మారుమోగిన ఆలయం. శివ పంచాక్షరీ హనుమాన్ మందిరం సన్నిధానంలోని 20 మంది శివ స్వాములు ఇరుముడులకు పూజలు నిర్వహించి ఈరోజు శనివారం నాడు హనుమాన్ మందిరంలో శివనామ స్మరణలతో భక్తిశ్రద్ధలతో శివ స్వాములు భజనలు నిర్వహించి కాలనీవాసులందరూ ఈ పూజలో పాల్గొని వారి యొక్క భక్తిని చాటుకున్నారు. శివ స్వాములు భక్తులందరికీ అన్న ప్రసాదం చేపట్టడం జరిగింది. శివస్వాములు ఇరుముడులతో కాశికి మరియు జ్యోతిర్లింగాలకు బయలుదేరడం జరిగింది.

# నూతన తహసిల్దార్ బాలరాజు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక నూతన తహసిల్దారుగా బాలరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు ఆయనకు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ సురేష్ రమేష్ లు అభినందనలు తెలియజేశారు